# నిజాయితీ

లంక పొగాకు చుట్ట చుట్టుకుంటూ కూర్చున్న వెంకన్నతాత ప్రక్కనే జేరాడు మనవడు నరసన్న.

"ఏరోయ్ నరసన్నా! చదువయిపోయిందా? అప్పుడే వచ్చావ్?" అని మనవణ్ణి పరామర్శించాడు.

రోజూ కంటే ముందుగానే చదువు ముగించి వచ్చాడు నరసన్న. ఆ సంగతి గుర్తుండటం వల్ల బిక బికుమంటూ" "అయిపోయింరితాతా!" అని జవాబిచ్చాడు.

నరసన్న చల్లకొచ్చి ముంతదాచినవాడి మాదిరి కదలకుండా, పలకకుండా కూర్చున్నాడు.

"నరసన్నా! ఇవ్వాళ బుద్ధిమంతుడ మల్లే కూర్చున్నావేరా?" అని అడిగాడు.

మంచి సందు చిక్కించుకున్నాడు నరసన్న.

"అయితే తాతా! నీ దగ్గర పెట్లో ఎక్కడో మంచి కలం వుండాలిగా...." అని మొదలు పెట్టాడు.

"అవునా వుంది. ఏమవుతుంది. మంచి ఖరీదైన కలం. బంగా రప్పూశిది అల్లాటప్పా కలంకాదు, ఏమనకున్నావో...." సగర్వంగా అన్నాడు.

"మరి నేను నాలుగో ఫారంకి వచ్చాగా, నాకు ఇచ్చేయగూడదా ఆకలం! నేను జాగ్రత్తగా వాడుకుంటాగా' అని అసలు సంగతి చెప్పేశాడు.

నరసన్న కళ్ళు ఆనందంతో మెరిశాయి.

"తప్పకుండా ఇస్తారా. ఆ కలం పట్టుకున్నవాడు గొప్పవాడు అయి తీరాల్సిందే. అంతే! ఒకటే లెక్క. నువ్వుకూడా గొప్ప ఆఫీసరు వయిపోవాల్సిందే. ఆకలం అలాంటిది." వెంకన్న ఎక్కడలేని ఉత్సాహం వచ్చి పడ్డట్టు చెప్పుకుపోతున్నాడు

తాతా! నువ్వే కొన్నావా ఆ కలం? మరి నీకు ఎక్కువ చదువు రాదుగా? అంత పెద్ద కలం ఎందుకు కొన్నావ్?" అని కుతుహలంగా ప్రశ్నించాడు.

కలం యిస్తానన మాటిచ్చాడు గాబట్టి గట్టి నిబ్బరంతోనే అడిగాడు వీరన్న.

అసలు మనవడు అడగకపోయినా కలం గురించి చెప్పేవాడే వెంకన్న అందులో మనవడు కోరి అడగడం వల్ల వెంకన్న ఉత్సాహం మరింత ఎక్కువైంది.

"బలే మాట అడిగేశవురా నరసన్నా! నా దగ్గరవున్న కలం నే కొన్నది కాదురా. నాకు బహుమానం ఇచ్చిన కలం. దాని కథ చాలా గమ్మత్తుగా వుంటుందిలే. చెప్తా విను".

ఈ రోజుల్లో అంటే ఈ చదువులూ, బొదువులూ తెగ వచ్చాయి గానీ, మారోజుల్లో మాకు చదువెక్కడదిరా. నామటుకు నాకు ఏమాత్రం చదువొచ్చుననీ! ఏదో వానకాలపు చదువు. కూడబలుక్కుని చదువగలను. అంతే. సంతకం పెట్టడం వచ్చు. అయితే మటుకేం! నౌకరికి కటకటమాత్రం లేదు. మా నాన్నవాళ్ళు మామూలు వ్యవసాయ పనుల్లో నన్ను పెట్టాలని చూశారు. నాకుమాత్రం ఆఫీసులో నౌకరీ మీదే గురి. చివరకు నేనే నెగ్గాలే. పట్నం వెళ్ళాను. తెలిసిన ఒకప్లీడరు సాయంచేసి హైకోర్టులో బిహాను పనియిప్పించారు సులభంగానే దొరికిందిఆ నౌకరీ.

నీతికి నిజాయితీకి మన వంశం పెట్టింది పేరు. అసలు మన వూరే. అలాంటిది. మా నాన్న చిన్నప్పటి నుంచీ అదే నూరిపోసేవాడు. నిజాయితీ వున్నవాడికి ధోకా వుండదనే వాడు. నిజాయితీ లేనివాడికి ప్రాణం లేనట్టే అనేవాడు. నా కది గట్టిగా నాటిపోయింది.

ఎంతో నమ్మకంగా పని చేసేవాణ్ని. ఎంత విలువగల వస్తువు లప్పగించినా భద్రంగా తిరిగి అప్పగించేవాణ్ని. పెద్ద పెద్ద దొరల దగ్గర భేషనిపించుకున్నాను.

మెల్లగా నన్ను ఆఫీసులో నుంచి జడ్జిల యిళ్ళ దగ్గర జవానుగా వేశారు. ఎక్కడయితే మటుకేం? వెంకన్న నిజాయితీ గలవాడని అందరూ మెచ్చుకునేవారు. ఎవరి యింటి దగ్గరవున్నాసరే యింటిల్లిపాదీ నన్ను ఎంతో గౌరవంగా, ఆప్యాయంగా చూసేవారు. ఇక జడ్జీల సంగతి చెప్పనే అక్కర్లేదు.

ఒకమాటు విశ్వనాథంగారని క్రొత్తగావచ్చిన జడ్జీగారింటికి నన్ను వేశారు. ఆయన చాలా నెమ్మదయినాడు. ఆయన భార్య నిజంగా శాంత మూర్తే. మామూలుగా యింట్లో క్రొత్త లేకుండా పని చేస్తున్నా. జడ్జీగారంటే గొప్పాయన అన్నమాట. ఇంటికి ఎంతమందో వస్తారు. వాళ్ళు ఎవరో ఎందుకొచ్చారో తెలుసుకొని జడ్జీగారికి చెప్పాలి. జడ్జీగారు ఇంట్లో లేకపోతే వచ్చినవాళ్ళకీ ఆ సంగతి చెప్పాలి.

జడ్జీగారు ప్రొద్దునపూట పెద్ద పెద్ద పుస్తకాలు చదువుతారు. పత్రికలు చూస్తారు. చదువుకోవడానికి వేరే గది వుంటుంది. ఎవరన్నావస్తే మాట్లాడుకోవడానికి యింకో గది వుంటుంది.

ఒక రోజు ఉదయం ఆయన గదిలో చదువుకుంటున్నాడు. ఆయన పేరూ అదీ చీటీ మీద వ్రాయించుకుని జడ్జీగారికి యిచ్చాను. జడ్జీగారు వచ్చి మాట్లాడారు. కాగితం కలం కావలసివచ్చింది. నన్ను

పిలిచి ఆ రెండూ తెమ్మన్నారు ఏదో సమాజం సమావేశానికి కాబోలు శుభాకాంక్షలు వ్రాసిఇచ్చారు. వచ్చినాయన వెళ్ళిపోయాడు కలం, లెటర్ ప్యాడు అక్కడే పెట్టి జడ్జిగారు చదువుకునే గదిలోకి వెళ్ళిపోయారు

మరో అరగంట అయిన తర్వాత జడ్జిగారి కోసం యింకో ఆయన వచ్చాడు. ఆయన ఏదో ఉత్సవానికి చందాకోసం వచ్చాడు. ఆయనిచ్చిన కాగితం జడ్జిగారికి చూపించాను. చదువుకునే గదిలోకి పిలవమన్నారు. అంతవరకు ఆయన ఎవరన్నా వస్తే మాట్లాడే గదిలోనే కూర్చున్నాడు. నన్ను చూసి గతుక్కుమన్నాడు. లేచి నుంచున్నాడు జడ్జిగారనుకున్నాడు కాబోలు లోపలికి రమన్నారని చెప్పాను. ఖంగారు పడుతున్నాడు ఎందుకో. ఎలాగయితేనేం జడ్జిగారి దగ్గరికి వెళ్ళాడు. చందా జాబితా అందించాడు జడ్జిగారు ఒక నిమిషం అది చదివి నన్ను పిలిచి కలం తీసుకు రమ్మన్నారు. అంతకుముందు పెట్టినచోటు గుర్తుండడం వల్ల అక్కడకు వెళ్ళాను తేవడానికి.

తీరా వెళ్ళి చూస్తే ప్యాడు వుందిగాని కలంలేదు. ఆశ్చర్యం వేసింది. ఏమీ తోచలేదు భయం కూడా వేసింది ఎన్నడూ లేంది.

ఆ గదిలో కొన్ని సోఫాలు, టీపాయి తప్ప మరేమీ సామాను లేదు. సోఫాలన్నీ వెతికాను కలం ఎక్కడా లేదు.

అప్పటికి ఆలస్యం కావటం వల్ల జడ్జిగారు నన్ను పిలిచారు ఖంగారుగా ఆయన దగ్గరకు వెళ్ళాను. కలం కనిపించలేదని చెప్పాను.

ఆయనకి అర్థం కాలేదు "ఏమవుతుంది వెంకన్నా? ఇప్పుడేగదా అక్కడకు పట్టుకొచ్చి పెట్టింది. ఈ లోగా ఎవ్వరూ రాలేదే ఇందాక వచ్చినాయన అప్పుడేవెళ్ళి పోయేడు. ఆగదిలోకి నువ్వుతప్ప యింకెవ్వరూ వెళ్ళలేదే. అన్నారు జడ్జిగారు. అంత నెమ్మదయిన వాడనుకున్న జడ్జి

నీతికి నిజాయితీకి మన వంశం పెట్టింది పేరు. అసలు మన వూరే అలాంటిది. మా నాన్న చిన్నప్పటి నుంచీ అదే నూరిపోసేవాడు. నిజాయితీ వున్నవాడికి ధోకా వుండదనే వాడు. నిజాయితీ లేనివాడికి ప్రాణం లేనట్టే అనేవాడు. నా కది గట్టిగా నాటిపోయింది.

ఎంతో నమ్మకంగా పని చేసేవాణ్ణి. ఎంత విలువగల వస్తువు లప్పగించినా భద్రంగా తిరిగి అప్పగించేవాణ్ణి. పెద్ద పెద్ద దొరల దగ్గర భేషనిపించుకున్నాను.

మెల్లగా నన్ను ఆఫీసులో నుంచి జడ్జిల యిళ్ళ దగ్గర జవానుగా వేశారు. ఎక్కడయితే మటుకేం? వెంకన్న నిజాయితీ గలవాడని అందరూ మెచ్చుకునేవారు. ఎవరి యింటి దగ్గరవున్నాసరే యింటిల్లిపాదీ నన్ను ఎంతో గౌరవంగా, అప్యాయంగా చూసేవారు. ఇక జడ్జిల సంగతి చెప్పనే అక్కర్లేదు.

ఒకమాటు విశ్వనాధంగారని క్రొత్తగావచ్చిన జడ్జీగారింటికి నన్ను వేశారు. ఆయన చాలా నెమ్మదయినాడు. ఆయన భార్య నిజంగా శాంతమూర్తే. మామూలుగా యింట్లో క్రొత్త లేకుండా పని చేస్తున్నా. జడ్జీగారంటే గొప్పాయన అన్నమాట. ఇంటికి ఎంతమందో వస్తారు. వాళ్ళు ఎవరో ఎందుకొచ్చారో తెలుసుకొని జడ్జీగారికి చెప్పాలి. జడ్జీగారు ఇంట్లో లేకపోతే వచ్చినవాళ్ళకి ఆ సంగతి చెప్పాలి.

జడ్జీగారు ప్రొద్దునపూట పెద్ద పెద్ద పుస్తకాలు చదువుతారు. పత్రికలు చూస్తారు. చదువుకోవడానికి వేరే గది వుంటుంది. ఎవరన్నా వస్తే మాట్లాడుకోవడానికి యింకో గది వుంటుంది.

ఒక రోజు ఉదయం ఆయన గదిలో చదువుకుంటున్నాడు. ఆయన పేరూ అదీ చీటీ మీద వ్రాయించుకుని జడ్జీగారికి యిచ్చాను. జడ్జీగారు వచ్చి మాట్లాడారు. కాగితం కలం కావలసివచ్చింది. నన్ను

పిలిచి ఆ రెండూ తెమ్మన్నారు ఏదో సమాజం సమావేశానికి కాబోలు శుభాకాంక్షలు వ్రాసిఇచ్చారు. వచ్చినాయన వెళ్ళిపోయాడు కలం, లెటర్ ప్యాడు అక్కడే పెట్టి జడ్జిగారు చదువుకునే గదిలోకి వెళ్ళిపోయారు

మరో అరగంట అయిన తర్వాత జడ్జిగారి కోసం యింకో ఆయన వచ్చాడు. ఆయన ఏదో ఉత్సవానికి చందాకోసం వచ్చాడు. ఆయనిచ్చిన కాగితం జడ్జిగారికి చూపించాను. చదువుకున గదిలోకి పిలవమన్నారు. అంతవరకు ఆయన ఎవరన్నా వస్తే మాట్లాడే గదిలోనే కూర్చున్నాడు. నన్ను చూసి గతుక్కుమన్నాడు. లేచి నుంచున్నాడు జడ్జిగారనుకున్నాడు కాబోలు లోపలికి రమన్నారని చెప్పాను. ఇంగారు పడుతున్నాడు ఎందుకో. ఎలాగయితేనేం జడ్జిగారి దగ్గరికి వెళ్ళాడు. చందా జాబితా అందించాడు జడ్జిగారు ఒక నిమిషం అది చదివి నన్ను పిలిచి కలం తీసుకు రమ్మన్నారు. అంతకుముందు పెట్టినచోటు గుర్తుండడం వల్ల అక్కడకు వెళ్ళాను తేవడానికి.

తీరా వెళ్ళి చూస్తే ప్యాడు వుండిగాని కలంలేదు. ఆశ్చర్యం వేసింది. ఏమీ తోచలేదు భయం కుడా వేసింది ఎన్నడూ లేంది.

ఆ గదిలో కొన్ని సోఫాలు, టీపాయి తప్ప మరేమీ సామాను లేదు. సోఫాలన్నీ వెతికాను కలం ఎక్కడా లేదు.

అప్పటికి ఆలస్యం కావటం వల్ల జడ్జిగారు నన్ను పిలిచారు ఖంగారుగా ఆయన దగ్గరకు వెళ్ళాను. కలం కనిపించలేదని చెప్పాను.

ఆయనకి అర్థం కాలేదు "ఏమవుతుంది వెంకన్నా? ఇప్పుడేగదా అక్కడకు పట్టుకొచ్చి పెట్టింది. ఈ లోగా ఎవ్వరూ రాలేదే ఇందాక వచ్చినాయన అప్పుడేవెళ్ళి పోయేడు. ఆగలోకి నువ్వుతప్ప యింకెవ్వరూ వెళ్ళలేదే. అన్నారు జడ్జిగారు. అంత నెమ్మదయిన వాడనుకున్న జడి

గారు. అంత మాట అనేశారు. ఆయన వచ్చింది కొత్త నాతత్వం యింకా బాగా ఆకళింపు చిసుకోలేదు. ప్రాణంపోయినా ఒప్పుకుంటా గాని చెడ్డమాట అనిపించుకునే ఏ పని చేయనని ఆయనకు అప్పటికి బాగా అర్థం కాలేదు.

చాలా బాధ పడ్డాను. కళ్ళ వెంట నీళ్ళు కూడా రాలాయి.

ఇదంతా చూస్తూ ఖంగారు పడుతున్న ఆయనకి ఏమీ పాలు పోలేదు. జడ్జిగారు చందా జాబితాలో వ్రాయాలి. ప్రస్తుతం అక్కడ జడ్జిగారి కలం లేదు. వచ్చినాయన చేతులు ఎందుకో వణుకుతున్నాయి. జేబుకు వున్న తనకలం తీయబోయాడు. దాని క్లిప్పు గట్టిగా వుండటం వల్ల గుంజ లాగవలసివచ్చింది. దాంతో జేబులోంచి జడ్జిగారి కలం ఎగిరి కింద పడింది.

వచ్చినాయన తన దొంగతనం బయటపడినందుకు శవంలా మారిపోయాడు. జడ్జిగారికి పట్టరానికోపం వచ్చింది. ఆ జాబితాకాగితం వచ్చినాయన పైకి విసిరి "పో, అవతలికి దొంగబుద్దీను నువ్వూనూ" అన్నారు

వచ్చినాయన తల వంచుకొని చక్కా పోయాడు చందా కాగితం తీసుకొని. ఎంత దగుల్బాజీ పని చేశాడు వాడు. చందా కని వచ్చి ఒక్క నిమిషం కన్ను ఏమారితే పెద్దమనిషి సోఫాలో కూర్చుని ఎదురుగుండా కలం కన్పిస్తే దాన్ని కాజేశాడు దొంగతనం బయట పడక మానుందా!! వాడు జన్మలో జడ్జిగారి ముఖం చూస్తాడా!!

సరే. ఆ క్రింద పడ్డ కలం తీసి టేబులు మీద పెట్టాను.

జడ్జిగారు నా వంక విచారంగా చూశారు.

"వెంకన్నా! తొందరపడి అన్నందుకు మనస్సు కష్టపెట్టుకోవద్దు నీతో ఎక్కువ పరిచయం లేకపోవటం వల్ల అలా జరిగింది" అన్నారు.

తర్వాత తర్వాత ఆ జడ్జిగారికి వెంకన్న అంటే నిజాయితీకి మారు పేరని తెలుసుకున్నారు. వేలు విలువచేసే సామానులూ నా మీద భరోసా వుంచి నా కప్పగించేవారు. వెండి బంగారపు సామానులుకూడా నా చేతే తీయించేవారు అల్మారల్లోంచి. అన్ని తాళాలు నాకిచ్చేవారు. అంత గురి కుదిరింది నామీద.

ఆయన బదిలీ అయి వెళ్ళిపోయేటప్పుడు "వెంకన్నా, ఈ కలం నువ్వు తీసుకో. చదువుకునే మీ పిల్లల కిచ్చివాడుకోమను. నీ జాయితీకి ఈ కలం నాచేతిలో పెట్టారు. అప్పట్నుంచి

ఈ కలాన్ని ప్రాణంగా చూసుకుంటున్నాను.

తర్వాత చాలామంది జడ్జిల యిళ్ళలో పని చేశాను. అందరికి ఈ కలం కథ చెప్పేవాణ్ని. ఫించను పుచ్చుకున్నాక పట్నం వదలి మన వూరు వచ్చేశాను.

అది కలం కథ. తెలిసిందా. అంత గొప్ప జడ్జిగారి కలం యిది జాగ్రత్తగా వాడుకోవా సుమా." అని ముగించాడు వెంకన్న.

"తప్పకుండా అలాగె తాతా" అన్నాడు నరసన్న.

"సరేలే.... పోయిపడుకో." అని మనవణ్ని పంపించి వెంకన్న నడుం వాల్చాడు.

గత జీవితం అంతా తలుచుకుంటూ హాయిగా నిద్రపోయాడు. వెంకన్న

*

గారు. అంత మాట అనేశారు. ఆయన వచ్చింది క్రొత్త నా తత్త్వం యింకా బాగా ఆకళింపు చేసుకోలేదు ప్రాణంపోయినా ఒప్పుకుంటా గాని చెడ్డమాట అనిపించుకునే ఏ పని చేయనని ఆయనకు అప్పటికి బాగా అర్థం కాలేదు.

చాలా బాధ పడ్డాను. కళ్ళ వెంట నీళ్ళు కూడా రాలాయి.

ఇదంతా చూస్తూ ఖంగారు పడుతున్న ఆయనకి ఏమీ పాలుపోలేదు. జడ్జిగారు చందా జాబితాలో వ్రాయాలి. ప్రస్తుతం అక్కడ జడ్జిగారి కలం లేదు. వచ్చినాయన చేతులు ఎందుకో వణుకుతున్నాయి. జేబుకు వున్న తనకలం తీయబోయాడు. దాని క్లిప్పు గట్టిగా వుండటం వల్ల గుంజి లాగవలసివచ్చింది. దాంతో జేబులోంచి జడ్జిగారి కలం ఎగిరి క్రింద పడింది.

వచ్చినాయన తన దొంగతనం బయటపడినందుకు శవంలా మారిపోయాడు. జడ్జిగారికి పట్టరానికోపం వచ్చింది. ఆ జాబితాకాగితం వచ్చినాయన పైకి విసిరి "పో, అవతలికి దొంగబుద్ధీను నువ్వూను" అన్నారు

వచ్చినాయన తల వంచుకొని చక్కా పోయాడు చందా కాగితం తీసుకొని. ఎంత దగుల్బాజీ పని చేశాడు వాడు. చందా కని వచ్చి ఒక్క నిమిషం కన్ను ఏమారితే పెద్దమనిషిలా సోఫాలో కూర్చుని ఎదురుగుండా కలం కన్పిస్తే దాన్ని కాజేశాడు దొంగతనం బయట పడక మానుతుందా!! వాడు జన్మలో జడ్జిగారి ముఖం చూస్తాడా!!

సరే. ఆ క్రింద పడ్డ కలం తీసి టేబులు మీద పెట్టాను.

జడ్జిగారు నా వంక విచారంగా చూశారు.

"వెంకన్నా! తొందరపడి అన్నందుకు మనస్సు కష్టపెట్టుకోవద్దు నీతో ఎక్కువ పరిచయం లేకపోవటం వల్ల అలా జరిగింది" అన్నారు.

తర్వాత తర్వాత ఆ జడ్జిగారికి వెంకన్న అంటే నిజాయితీకి మారు పేరని తెలుసుకున్నారు. వేలు విలువచేసే సామానులు నా మీద భరోసా వుంచి నా కప్పగించేవారు. వెండి బంగారపు సామానులుకూడా నా చేతే తీయించేవారు అల్మారల్లోంచి. అన్ని తాళాలు నాకిచ్చేవారు. అంత గురి కుదిరింది నామీద.

ఆయన బదిలీ అయి వెళ్ళిపోయేటప్పుడు "వెంకన్నా, ఈ కలం నువ్వు తీసుకో. చదువుకునే మీ పిల్లల కిచ్చివాడుకోమను. నీ జాయితీకి ఈ కలం నాచేతిలో పెట్టారు. అప్పట్నుంచి

ఈ కలాన్ని ప్రాణంగా చూసుకుంటున్నాను.

తర్వాత చాలామంది జడ్జిల యిళ్ళలో పని చేశాను. అందరికి ఈ కలం కథ చెప్పేవాణ్ని. ఫించను పుచ్చుకున్నాక పట్నం వదలి మన వూరు వచ్చేశాను.

అది కలం కథ. తెలిసిందా. అంత గొప్ప జడ్జిగారి కలం యిది జాగ్రత్తగా వాడుకోవా సుమా." అని ముగించాడు వెంకన్న.

"తప్పకుండా అలాగె తాతా" అన్నాడు నరసన్న.

"సరేలే.... పోయిపడుకో." అని మనవణ్ని పంపించి వెంకన్న నడుం వాల్చాడు.

గత జీవితం అంతా తలుచుకుంటూ హాయిగా నిద్రపోయాడు. వెంకన్న

*